# సీపీఐ లో చేరిన సాముల‌గూడెం ఎంపీటీసీ, 100 కుటుంబాలు



4 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 26, జూన్ 2024




# ఆక్రమణలపై ఉక్కు పాదం...

- ఫుట్ పాత్ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతున్న అధికారులు
- డీఎల్పిఓ ఆదేశాలతో ముందుకు కదిలిన ఎంపీఓ.
- జానంపేట సంత పరిసరాల్లో ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలపై దృష్టి సారించాలంటున్న ప్రజలు...?

2 లో..



పినపాక సూర్య (మేజర్ న్యూస్)-ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో ముందుకు కదిలారు.గత ప్రభుత్వ పాలనలో ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ నందు ఆక్రమునకు గురై ప్రధాన రహదానికి ఇరువైపులా చొచ్చుకు వచ్చిన పలు వ్యాపార సముదాయాలతో సంవత్సరాల తరబడి మురుగునీటి కాలువలు ప్రధాన రహదారిని ముంచేత్తు వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్నాయి.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

- నియోజకవర్గంలోని పలు సమస్యలు కలెక్టర్ కు వివరించిన ఎమ్మెల్యే జారె


2 లో..

## అమ్మ బాబోయ్ కోతులు. బెంబేలెత్తుతున్న విద్యార్థులు


2 లో..

## ఆటో బోల్తా పడి 16 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు


4 లో..

# కొత్త తండ పంచాయతీలో సమస్యలు కోకొల్లలు

- అధికారులకు పట్టదు పంచాయతీకి గిట్టదు - భీముడు బజారు అస్తవ్యస్తం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలం కొత్త తండా (ఎం) పంచాయతీలో సమస్యలు తీష్ట వేసి ఉన్నాయి. పంచాయతీ మొత్తంలో రెండే గ్రామాలు అయినప్పటికీ పారిశుద్ధ్య పనులు చేయటంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారు. దానికి ఉదాహరణ బానోత్ భీముడు బజారు ప్రత్యక్ష సాక్ష్యం. ఎన్నో ఏళ్ల నుంచి ఆ బజారుకు సీసీ రోడ్డు గాని మంచినీటి సమస్య కానీ విద్యుత్తు దీపాలు కూడా వెలిగే పరిస్థితి లేదు విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు వాలి తరచు అంతరాయం ఏర్పడి ఆ ప్రాంతవాసులు నానా యాతనం పడుతున్నారు.


2 లో..

## ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు ఈనెల 24వ తేదీ ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్ యంపీసి. విభాగంలో షేక్. సానియా 462/470,షేక్.రియాజ్ 462 / 470,బైపీసి.విభాగంలో జీ. భాగ్యలక్ష్మి 422/440,సీఈసి.విభాగంలో యం.గౌతమి 470/500,యం.శ్రావణి 444/500,యన్..భవాని 436/500,సీహెచ్..సౌజన్య 428/500,హెచ్.ఈసీ.విభాగంలో యండి.ఫరీనా 440/500 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణారావు,యస్.యస్ యస్ పీఓ. లింగారావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొత్తూరు మనోజ్17 వవర్ధంతి సందర్భంగా వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం అందజేత



**వైరా సూర్య మేజర్ న్యూస్:-** కొత్తూరు వెంకట రమణ కుమారుడు మనోజ్ 17 వ వర్ధంతి సందర్భంగా వైరా పెన్షనర్ల ప్రోత్సాహంతో స్థానిక పెన్షనర్ భవన్ లో నివసిస్తున్న అనాధ వృద్ధ మహిళలకు కొత్తురు వెంకట రమణ,సులోచన దంపతుల కుమారుడు స్రవంత్ నూతన వస్త్రములు మరియు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వెంట వైరా మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు శ్రీ పైడిపల్లి సత్యనారాయణ,టీ.వి.కృష్ణయ్య సూరి (ప్రధాన కార్యదర్శి),యన్.పెంటయ్య యం.వాసుదాసు,షేక్.వలీజాన్ చల్లా.కృష్ణారావు, యస్.వెంకటేశ్వరరావు, జీ.సుబ్బయ్య, కే.పురుషోత్తంరావు పాల్గొని "కొత్తూరురమణదంపతులను"అభినందించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

### భాగం సేవా పౌండషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి చేయూత



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బోనకల్ తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల పరిధిలోని చిరునోముల ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చాటిన వేమా అరవింద్ కు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ నగదు ప్రోత్సాహన్ని పున్నం చందర్ చేతుల మీదుగా అందించారు. ఈ అయన మాట్లాడుతూ పది ఫలితాల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు భాగం సేవా పౌండషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు పట్టుదలతో, కృషితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయులతో ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమావేశం



**మధిర సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం పార్లమెంట్ ఎంపీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన తాండ్ర వినోద రావు మంగళవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో గత ఎన్నికలలో బిజెపికి 1,20,000 ఓట్లు వచ్చాయని ఇది బిజెపి నైతిక గెలుపు అని సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలను, ఖమ్మం ఎంపీ స్థానాన్ని కైవాసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో నాబార్డ్ ఆధ్వర్యంలో ఫార్మా ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండేందుకు కృషి చేస్తామని అన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మేము ఎప్పుడు సానుకూలంగా ఉంటామని అందరం కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో లెదర్ పార్క్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి కావలసిన సహకారాన్ని కేంద్ర మంత్రుల ద్వారా అందేటట్లు సహకరిస్తానన్నారు. మధిర నియోజకవర్గంలో కేంద్ర విద్యాలయం స్థాపనకు తన వంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర రైల్వే మంత్రిని కలిసి మధిరలో కొన్ని ఎక్స్ప్రెస్లు హాల్టింగ్ కోరతానని అన్నారు. అమృత్ రైల్వేస్టేషన్లో భాగంగా మధిర రైల్వే స్టేషన్ ను 25 వేల కోట్ల రూపాయలతో చేసే ఆధునీకరణ పనులను వేగవంతంగా జరిగేలా చూడాలని కేంద్రమంత్రిని కలిసి మాట్లాడతానన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి కూడా పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంకా సక్రమంగా అమలు చేయలేదని వాటిని వెంటనే అమలు జరిగేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో 1985 లో రిక్రూట్ అయిన పోలీస్ కానిస్టేబుల్లకు పదోన్నతి కల్పించి పోస్టింగ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏఎస్సై,ఎస్సై లుగా శిక్షణపొంది మూడేళ్లుగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారని,పదవీవిరమణ సమయం వచ్చినా ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పదోన్నతి కల్పించి తక్షణమే పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా వైరా రిజర్వాయర్ లో పూర్తిస్థాయి నీటి లభ్యత లేకపోవటంతో త్రాగు-సాగు నీటి సమస్య ఏర్పడిందని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రులు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి ఏలూరి నాగేశ్వరావు,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు చావా కిరణ్, రూరల్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు దోర్నాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం

### తమ్మిన ఆద్వర్యంలో కదిలిన రైతాంగం





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సీతారామ ప్రాజెక్ట్ నిర్వహణలో వ్యవసాయ భూములు కోల్పోయి, ఏండ్లుగా ఎదురుచూస్తున్న మండల పరిదిలోని యాతాలకుంట నిర్వాసితులకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తమ్మిన రవి ఆద్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు.భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తమ్మిన రవి మట్లాడుతూ గత ప్రభుత్వంలో చుట్టు పక్కల గ్రామాలలోని భూ నిర్వాసితులకు అందిన ప్యాకేజి తమకు మాత్రం అందకుండా అందని ద్రాక్షగా మిగిలిందని, ప్యాకేజి కోసం ఎదురుచూసి కొందరు ప్రాణాలు సైతం విడిచారని ఆవేధన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల సమయంలోనే ప్యాకేజీ అందించటం ఆనందంగా ఉందన్నారు.తమ గోడును ఆలకించిన మంత్రులు,ఎం.ఎల్.ఏ మాకు అండగా నిలిచారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షుడు శివ వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ న రి ్స ం ఎ ే శ ్ర ా రా వ ు , గా ద చెన్నారావు,నరుకుళ్ళ అప్పారావు, మాజీ సర్పంచ్ తాటి మోహన్ రావు,మాజీ ఉప సర్పంచ్ రాయల నరేంద్రకుమార్, రాంప్రసాద్, బట్టు మధుసూదన్ రెడ్డి,రాయల శ్రీకాంత్, పల్లె రామకృష్ణ , మండే నరసింహారావు, ,తురస భానుచందర్, సవలం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులను ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు వున్నారు.



## విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

### విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి




**సూర్య ప్రతినిధి ఖమ్మం** : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో మంగళవారంప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గావస్తున్నా విద్యారంగం మీద దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు కులానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఇది సరైనది కాదని అన్ని కులాలకు కలిపి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కామన్ విద్యా విధానాన్ని పెంపొందించే



విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వేరువేరు కులాలకు పాఠశాలలను సపరేట్గా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సమానత్వ భావన రాదన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం ఏర్పరిచిన గురుకులాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేక కూనరిలుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్, వాచ్మెన్స్ లేరన్నారు. టీచర్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, పాలేరు జేఎన్టీయూ కాలేజీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్ సాగర్ రామకృష్ణ శ్రీకాంత్ సంపత్ కిరణ్ ఉమేష్ గోపి భాను తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** : సింగరేణి(కారేపల్లిజూన్25) మండలంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్లో ప్రవేశాలకు ఈనెల 27 తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. మురళి కళాశాలలో ఎంపీసీ,బైపీసీ, సీఈసీ,ఎంఈసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు పదో తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశాలను కల్పిస్తున్నామన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, పదో తరగతి మెమోలతో కళాశాలలకు 27వ తేదిన హాజరు కావాలని కోరారు.

## నీట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ లో లక్షలాది రూపాయలకు అవినీతి.. తమ్మినేని

### ధన రాజకీయం కొంతకాలమే...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** : నీట్ పరిక్షపత్రాల లీకేజీలో లక్షలాదిరూపాయలు అవినీతి జరిగిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని.వీరభద్రం ఆరోపించారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో సిపిఎం పార్టీ మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు.రెండురోజులుగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ...గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని, లీకేజీ సూత్రధారులు ఇంతవరకు సిఖించకుండా కేంద్రప్రభుత్వం జాప్యం చేయడపట్ల ఆవేదనవ్యక్తం



చేశారు.అధికారం అనేది ఏ పార్టీకి శాశ్వతంగా ఉండదని గతంలో పరిపాలించిన పార్టీల పరిస్థితి ఈ నాడు ఏమైందో అందరికి తెలుసని,ధన దాహంతో గెలావలనుకున్న విర్రవీగిన వారి పరిస్థితి ఇటీవల జరిగిన ఎన్నికల పలితాలు సూచమన్నారు.కమినిస్టులకు రాజాధికారం ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని డబ్బు రాజకీయం భూస్థాపితం చేసి సిపిఎం పార్టీవైపు ప్రజలు చూసే సమయం తోరలోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు కొంత అమలు జరిగినప్పటికి ఇచ్చిన ప్రతి హామీని నిరవేర్చాలని,రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఒకే సారీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికి సంస్థ లకే ఒప్పచెప్పి,ఆంధ్ర తెలంగాణ విడిపోయే సమయంలో తెలంగాణకు ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ హామీని నిరవేర్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకం ప్రారంభమైందని మెజార్టీతో గెలుస్తన్న మోదీ గ్రాఫ్ తగ్గి ఇతరుల స్ఫోర్ట్ తో అధికారంలో నెగ్గేపరిస్థితి దాపురించిందని గుర్తు చేశారు.ముందుగా చిన్నగోపతి గ్రామానికి చేరుకున్న తమ్మినేని. వీరభద్రమ్, పోతినేని.ఉదర్శన్ లకు సిపిఎం పార్టీ గ్రామశాఖ ఘనస్వాగతం పలికారు.డా,,బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలువేసి ,అమరు జీవులైన గోపాల్ రెడ్డి,బండారు. పాపయ్య,మాజీ సర్పంచ్ లింగాల.యోహాను,భూషి, అజరయ్య లకు నివాళ్ళు అర్పించారు. అనంతరం శిక్షణ ప్రాగణంలో ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ నాయకులు కొప్పుల.కృష్ణయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య వీరభద్రం నాయక్, తాళ్లపల్లి కృష్ణ మండల కార్యదర్శి చెరుకుమల్లి.కుటుంబరావు మండల నాయకులు డా,,బోయినపల్లి.శ్రీనువసరావు,మాజీ ఊసర్పంచ్ బండారు. మల్లయ్య,, అన్నారపు. వెంకటేశ్వర్లు, బుర్రి.గోపయ్య, కొండయ్య, బొలమాల.యోహాను, వీరభద్రం, సరోజిని,కుమారి,వెంకటరమణ,రూబెన్,దనరాజు,సత్యం,కార్యకర్తలు,యూత్ పాల్గొన్నారు.

## లబ్దిదారులకు నాణ్యమైన సేవలందించండి



డి.ఆర్.డి.ఓ పి.డి సన్యాసయ్య




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** : ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని డి.ఆర్.డి.ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ సన్యాసయ్య గ్రామదీపికలు,వెలుగు సిబ్బందికి సూచించారు.పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో వెలుగు సిబ్బంది, వి.ఓ.ఏలతో మంగళవారం రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా హజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ అంశాలైన బ్యాంక్ లింకేజి, లైవ్ మీటంగ్స్, లోన్ల రీపేమెంట్స్, పుస్తకాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్, త్వరలో మండల స్థాయిలో ఏర్పాటు చేయనున్న క్యాంటీన్ పై సలహాలు,సూచనలు అందజేశారు , పేరటి కోళ్ళ పెంపకం ,అమ్మకం, గేదెల పెంపకం , మీ సేవ కేంద్రాలు, ప్రభుత్వ అంశాలు పై పలు సూచనలు చేయటంతో పాటు లబ్దీదారులకు నాణ్యమైన సేవలు మండల సమాఖ్య,గ్రామ సంఘాల ద్వారా అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏ.పి.ఎం సుబ్బారావు, ఈ.ఓ డ్వాక్రా రత్నకుమారి, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్, ఎం.ఎస్.ఏ ఇందిరా, వి.ఓ.ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఖమ్మం డిఇఓ సోమశేఖర శర్మ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని ఖమ్మం డిఈఓ సోమశేఖర శర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల, రావినూతల, జానకిపురం ఉన్నత పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ముష్టికుంట్ల పాఠశాలలో 9, 10 తరగతి గదుల లోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు తెలుగులో ధారాలంగా చదవకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు తడబాటు లేకుండా చదివేలా శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. రావినూతల పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి గణితం, సైన్స్ పాఠ్యాంశాలలోని సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు బాగుండడం పట్ల సంతృప్తి చెందారు. అనంతరం జానకిపురం పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. హాజరశాతం బాగా తక్కువగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు హాజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో పాటు బెంచీలపై కూర్చొని ఉపాధ్యాయులు చెప్పే బోధనను పరిశీలించడంతోపాటు పిల్లల సామర్థ్యాలను డీఈఓ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేపట్టి విద్యాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఆయన వెంట మండల నోడల్ అధికారి దామాల పుల్లయ్య ఉన్నారు.

# లోక్ సభలో ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళ వారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రెండో రోజున తెలంగాణ వారికి అవకాశం ఇవ్వగా.. ప్రమాణ స్వీకారం చేశారు. జై హింద్, జై తెలంగాణ, జై సంవిదాన్(రాజ్యాంగం) అంటూ ముగించి అలోచింపజేశారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, యువకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## తమకు న్యాయం చేయాలని మోసపోయిన మిర్చి రైతులు ఎస్సై కి మొర



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామానికి చెందిన మిర్చి వ్యాపారి తమకు ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన రైతులు మంగళవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్సై వెంకటేష్ కు మొరపెట్టుకున్నారు.మొలుగుమాడు గ్రామానికి చెందిన సుమారు 60 మంది బాధిత రైతులు తమ గ్రామానికే చెందిన మిర్చి వ్యాపారి ఖరీదు కృష్ణారావు తమ వద్ద తాము పండించిన మిర్చి పంటను తీసుకొని ఇంతవరకు డబ్బులు చెల్లించలేదని తమకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలని ఎస్సైని కోరారు.ఈ కార్యక్రమంలో చీరాల పిచ్చయ్య, రామిశెట్టి వాసు,రేలచెర్ల సతీష్,రేలచెర్ల బాలకృష్ణ, ఖరీదు కిషోర్,వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఖరీదు నరేష్,రేలచెర్ల రామకృష్ణ,బూరు కృష్ణ, చీరాల ముత్తయ్య, వీరభద్రరావు రైతులు పాల్గొన్నారు.

## స్లాబ్ ఐరన్ షీట్లు అపహరించిన దొంగలు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** ఇంటి స్లాబ్ నిర్మాణానికి ఉపయోగించే ఐరన్ షీట్లు అపహరణకు గురైన ఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఎలా ఉన్నాయి. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు బండారు శ్యామ్, శ్రీను ఇరువురు కలిసి స్లాబ్ నిర్మాణానికి సెంట్రింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. పందిళ్ళపల్లిలోని బస్టాండ్ సెంటర్లో అలవాల జానకిరాములు ఇంటి నిర్మాణానికి తీసుకువచ్చిన ఐరన్ షీట్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అపహరించుకు వెళ్లారు. గతంలో చింతకాని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇంటి నిర్మాణానికి తీసుకువచ్చిన 50 ఐరన్ షీట్స్ సైతం అపహరణకు గురైనాయి. అంతేకాకుండా పందిళ్ళపల్లి సమీపంలోని వెంచర్ల లోని 70 ఐరన్ షీట్ సైతం అపహరణ గురి కావడంతో సెంట్రింగ్ కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన బండారు శ్యామ్ శ్రీనులవి వందకు పైగా ఐరన్ సీట్లు దుండగులు రెండుసార్లు దొంగిలించబడడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కల్పించే ఐరన్ షీట్లను లేకుండా పోయాయని విచారించి తగు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తమ్ముడిపై అన్న,వదిన దాడి

**కొడవలితో దాడి చెయ్యటంతో తీవ్రగాయాలు**

**ఊపిరితిత్తులకు గాయం**

**మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు**

**భూతగాదాలే దాడికి కారణమంటున్న గ్రామస్థులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తమ్ముడిపై అన్న,వదినలు కొడవలితో దాడి చేసి హత్యకు యత్నించటం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది. పశువులకు గడ్డి కోస్తున్న సమయంలో అన్న,తమ్ముల మధ్య చెలరేగిన చిన్నపాటి గొడవ చిలికి,చిలికి గాలివానగా మారి హత్యాయత్నానికి దారితీసినట్లు సమాచారం.వివరాల్లోకి వెళ్ళితే మండల పరిదిలోని నారాయణపురం గ్రామానికి చెందిన వంట్ల వెంకటప్పారావు, సత్యనారాయణలు అన్నదమ్ములు.వీరికి 3 ఎకరాలన్నర వ్యవసాయ భూమి ఉందని, ఈ భూమి విషయంలో గతంలో గొడవలు జరగ్గా పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి ఒక ఎకరాన్ని మూడు బాగాలుగా పంచటం జరిగిందని,మంగళవారం తమ్ముడు వంట్ల సత్యనారాయణ వాటాలో అన్న వెంకటప్పారావు గడ్డి కోస్తుండగా విషయం తెలుసుకున్న తమ్ముడు, అన్నను నాకు పశువులు ఉన్నాయి,నా వాటాలో గడ్డి ఎందుకు కోస్తున్నావని అడిగిన క్రమంలో మాటా,మాటా పెరిగటం తమ్ముడిని అన్న కిందపడేసి కొట్టటం,అదే సమయంలో పక్కనే ఉన్న వదిన కొడవలితో మరిదిపై దాడి చేయటం క్షణాలలో జరిగిపోయినట్లు బాదితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.తక్షణమే గాయపడిన వ్యక్తిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఊపిరితిత్తులకు గాయమైందని,మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించాలని తెలపటంతో బాదితుడిని ఖమ్మం తరలించారు.హత్యా యత్నానికి ప్రయత్నించిన అన్నవదినలపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ,కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులను ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు వున్నారు.



# ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టులు కావటం లేదు

**సీతారామతో సింగరేణి నీరు అందించాలి..**

**సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి..**

**కండిషన్ లేకుండా రుణమాఫీ చేయాలి-సీపీఐ(ఎం) ...**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్ 25)ప్రభుత్వాలు మారుతున్న సాగునీరు అందించే ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ఆయన కార్యకర్తలకు క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు పథకాల పేరుతో ప్రజలను మభ్యపుచ్చి అనంతరం ప్రాజెక్టు పక్కన పెట్టడం, పథకాలను అమలుపై కొర్రీలు పెట్టడం పాలకులకు పరిపాటయిందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో సింగరేణి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో సింగరేణి మండలం అంతా సాగునీరు అందించేలా ప్రాజెక్టు కాలువ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు కుటుంబానికి రూ. రెండు లక్షలంటూ కొర్రీలు పెట్టటం సరికాదన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రూ. రెండు లక్షల మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీలో గత ప్రభుత్వం చేసిన మానవ, సాంకేతిక తప్పిదాలను అధిగమించి రైతు అన్ని రుణాలు మాఫీ వెంటనే చేయాలని కోరారు. వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు కౌలు రైతుతో సహా రైతు భరోసారూ. 15వేలు అందించాలన్నారు. దేశ రాజకీయ ఆర్థిక అంశాలపై ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని కోరారు సోషల్ మీడియా అసత్య ప్రచార వరవడిలో చిక్కుకోకుండా సమాజ చైతన్యంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్, పండగ కొండయ్య, ముండ్ల ఏకాంబరం, కుర్సం శ్రీను, పాసిన్ని నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 26, జూన్ 2024

## క్రీడా పాఠశాల ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక

### - మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ క్రీడ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు అందులో భాగంగా.. ఈనెల 27వ తేదీన మండల వనరుల కేంద్రం వద్ద క్రీడలు నిర్వహించి క్రీడల్లో రాణించిన 20 మంది బాలికలను, 20 మంది బాలురను, ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. అక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి క్రీడా పాఠశాలలో చేర్పించుకోవడం జరుగుతుందన్నారు. విద్యా అర్హత 31-8 - 2016 లోపు జన్మించి ఉండాలని, ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు, సడి సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో, పాల్గొనాలని తెలిపారు.

## సికెల్ సెల్ ఎనీమియా పై అవగాహన ర్యాలీ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని అంగన్వాడి సులానగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బోడు సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు సికెల్ సెల్ ఎనీమియా పై అవగాహన ర్యాలీ మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రరావు, సిడిపిఓ మంగతార, వైద్య సిబ్బంది మాట్లాడారు. సికిల్ సెల్ ఎనీమియా ప్రజల్లో అవగాహన కలిగించాలని, దీనివల్ల ఒక్కొక్కసారి ప్రాణాంతకం కావచ్చు అని వివరించారు. గుండ్రంగా ఉండే ఎర్ర రక్త కణాలు సికిల్ సెల్ ఎనీమియా వల్ల కొడవలి ఆకారంలో మారి రోగికి అతి నీరసం కాళ్లు వాపు, నీరు చేరడం వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని ,,వీటిని గుర్తించిన వెంటనే ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలోనూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు ఉచితంగా చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి గణేష్ గాంధీ, సులానగర్ వైద్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జా విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ, సక్కుబాయి, లక్ష్మీ నిర్మల, యశోద, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కౌన్సిల్లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గా కె.విశ్వనాథ్,ఆరెల్లి కృష్ణ ఎన్నిక



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇటీవల ఇల్లందు పట్టణంలో జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని 17 మందితో కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నూతనంగా రాష్ట్ర ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే విశ్వనాథ్, ఆరెల్లి క్రిష్ణ లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఐ ఎఫ్ టు నూతన కార్యవర్గంలో ఎన్నిక కాబడిన రాష్ట్ర అధ్యక్షులు గా కే విశ్వనాథ్( గోదావరిఖని) ఉపాధ్యక్షుడు పి వరదయ్య (నిజామాబాద్)ఉపాధ్యక్షుడుగా ఎస్.కె మదర్ (మహబూబాబాద్ )ప్రధాన కార్యదర్శి గా ఆర్.ఎల్.కృష్ణ (వరంగల్ )సహాయ కార్యదర్శిగా డి. రామ్ సింగ్ (భద్రాద్రి కొత్తగూడెం) సహాయ కార్యదర్శి నున్న అప్పారావు (వరంగల్) కోశాధికారిగా డి. లచ్చన్న (పెద్దపల్లి )లను కార్యవర్గంగా ఎన్నుకోగా మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కౌన్సిల్లో పది తీర్మానాలను ఆమోదింప చేశారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడ్ల ను రద్దు చేయాలని,చిన్న పరిశ్రమలపై జీఎస్టి తొలగించాలని తీర్మానం చేశారు.సింగరేణి బొగ్గు బావుల వేలంపాటను వెంటనే ఆపాలని, కొత్త అండర్ గ్రౌండ్ బావులను ప్రారంభించాలని, ఉపాధి కూలీలకు రోజుకు రూ 750 లు చెల్లించాలని తీర్మానం చేశారు. నెలవారి జీతాలు పొందుతున్న కార్మికులకు రూ 26 వేలను జీతం చెల్లించాలని తీర్మానింపజేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారం వెంటనే అరికట్టాలని, నేరస్థులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసులపై బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కంగారు పేరుతో చేసిన దాడులను నిలిపివేయాలని తీర్మానం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలని, హమాలీ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ 7000 వేలు పెన్షన్ ఇచ్చే విధంగా చట్టం చేయాలని, అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని పలు తీర్మానాలను ఈ కౌన్సిల్లో ఆమోదింప చేశారు. బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని కౌన్సిల్ పిలుపు ఇస్తున్నట్లు వారు తెలిపారు.వివిధ జిల్లాల నుండి పాల్గొన్న 200 మంది ప్రతినిధులతో జరిగిన కౌన్సిల్లో గత మహాసభ నుండి కౌన్సిల్ వరకు జరిగిన ఉద్యమ కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను, పలు తీర్మానాలను చేసుకున్నట్లుగా అదేవిధంగా గతంలో బిజెపి ప్రభుత్వం చేసిన 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం బొగ్గు బావులను వేలంపాట వేయాటన్ని నిరసిస్తూ జులై 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని కౌన్సిల్ పిలుపు ఇస్తున్నట్లు వారు తెలిపారు.

## చెరువుగట్లపై దేవాలయాల వద్ద వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలి

### - మండల బిజెపి నాయకులు డిమాండ్

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాల్లో కొంతమంది వ్యాపారస్తులు వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లుగా వేయటం వల్ల ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చెరువు కట్టపై ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద కొంతమంది చికెన్ షాప్ నిర్వాహకులు, నూడిల్స్ పాయింట్స్ యజమానులు, అలాగే హెూటల్ నిర్వాహకులు, మాంసం వ్యర్థాలను, కవర్లు, కుళ్లిపోయిన తినుబండారాలు, వేయడంతో ఆ ప్రాంతంలో వెళ్లే గ్రామస్తులు, భక్తులు, దుర్వాసన భరించలేక అనారోగ్యాలకు గురవుతున్నారు.. ఇదే విషయం గతంలో పంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారస్తులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వ్యర్థాలు వేసే వారిని గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలో వ్యాపారస్తులు సైతం వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థాలను, వేయకుండా గ్రామపంచాయతీ అధికారులకు సహకరించి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, హిందూ యాక్టివిస్ట్ మరకాల రవీందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బుక్య రాంపండు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు నుండి బదిలీ అయిన విజయ శేఖర్ బాబుకు ఆత్మీయ వీడ్కోలు



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)- సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నందు పనిచేసి బదిలీ పై రామగుండం-3 ఏరియాకు వెళుతున్న డిజియం(ఇ,యం) విజయ శేకర్ బాబు ను ఏరియా ఉన్నతాధికారులు స్థానిక జియం కార్యాలయంలో మంగళవారం నాడు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లో విజయ శేఖర్ చేసిన సేవలు మరువలేనివని, అలాగే పనిలో నీతి గా వ్యవహరించి అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, రామగుండం-3 ఏరియా నందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాందించలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం(సివిల్)రవి కుమార్, యస్.ఇ(ఇ,యం) క్రిస్టఫర్, యస్.ఇ(పర్చేజ్) దిలీప్ కుమార్, డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.మల్ల రెడ్డి, అధికారులు ధనుంజయ రెడ్డి, మహేష్, యూసఫ్, నాగేశ్వరరావు, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

### -కొక్కుసారంగపాణి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఐఎఫ్టుయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 26న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందు మండల పరిధిలోని పోలారం,కొమరారం హమాలీ కార్మికులతో కరపత్రాలు ఆవిష్కరింపచేసిన అనంతరం కొక్కు సారంగపాణి మాట్లాడుతు ఆటో మోటారు కార్మిక రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,రాష్ట్రములో కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని,రాష్ట్రంలో కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలపై కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల హమాలి ,మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న,నాయకులు పందిర్లపల్లి శ్రీను,శ్రీరామ్ యాకస్వామి, వాంకుడోత్ హచ్చా, రామారావు,రాములు, మద్దెల రవి,రామ్మూర్తి, బుచ్చయ్య,కోటయ్య,తేలే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన తుమ్మల

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలో రైతు వేదిక లో మంగళవారం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో పినపాక మండల వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎక్కువమంది రైతులు సుమారు పది ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసా అందించాలని అన్నారు. ఈ పథకం కోసం రైతుల రేషన్ కార్డు లేదా ఆదాయ పన్ను పరిణయంలోకి తీసుకోరాదని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు అందిస్తే సన్న కారు, చిన్న కారు రైతులకు మేలు జరుగుతుందని, రైతులు పండించిన ధాన్యానికి కింటాకి రూ 500 లు బోనస్ అందించాలని కోరారు. 119 నియోజకవర్గాల నుంచి రైతులందరూ ఇదే అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కంది సుబ్బారెడ్డి, ఏడి ఈ తాతారావు, ఏవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు, పినపాక నియోజకవర్గం రైతులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**-జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు**
**-ప్రతి పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి**
**-శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాలలో నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై 1 తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్లోని అధికారులు,సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణకు సంభందించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహామాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సిఐ ఇంద్రశేనారెడ్డి , ఎస్సై రాణాప్రతాప్ లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహామాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి , ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# జూలూరుపాడు డోర్నకల్ రోడ్డు సైడ్ డ్రైనేజీకి గ్రీన్ సిగ్నల్

**- ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు**
**- పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలి ఎమ్మెల్యే జారే**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ, డోర్నకల్ ఆర్ అండ్ బి రహదారికి ఇటీవల మంజూరైన సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సైడ్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లో చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వం కేవలం కాగితాలపైనే డ్రైనేజీ చూపించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కృషితో డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. మండల కేంద్ర ప్రజలకు డ్రైనేజీ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం జరిగిందన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన వేగంతో పూర్తిచేయాలని సధర్ కాంట్రాక్టర్ ఉప్పతల ఏడుకొండలు ను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, సంకా శంకర్, ఫజల్ బక్స్, చలపతి, రాయల రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు అపన్న హస్తం

**-రూ 75 వేల మొక్కజొన్న విత్తనాల పంపిణీ**

గుండాల,సూర్య (మేజర్ న్యూస్)-గత మూడు నెలల క్రితం గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో పదిమంది రైతుల యాసంగి మొక్కజొన్న చేనులు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కాగా సుమారు ఐదు లక్షల నష్టం వాటిల్లింది. ఈ క్రమంలోనే సంఘటన స్థలాన్ని సందర్శించిన వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు నష్టపోయిన రైతులందరికీ మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా అందిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చి మాట ప్రకారం బైయర్ కంపెనీ, సింజంట,ర్యాలీస్, కంపెనీ కావేరి సీడ్స్, అడ్వాంటా కంపెనీల ఆధ్వర్యంలో మంగళవారం గుండాల గ్రామంలో పోతిరెడ్డిగూడెం గ్రామ రైతులకు విత్తనాలను అందజేశారు. వీటి విలువ సుమారు రూ 75 వేల విలువ ఉంటుంది ఒక్కొక్క రైతుకు ఐదు ప్యాకెట్లు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి పుల్లఖండం ఉపేందర్ రావు, కోశాధికారి అనుములు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాల నారాయణమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ నష్టపోయిన రైతులకు చేయూతనందించాలనే దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగబోయిన రామక్క మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతులకు బాసట గా నిలిచి మొక్కజొన్న విత్తనాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానాల వీరన్న,మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, మానాల ప్రణీత్, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత నాగ మల్లయ్య, తాటికొండ వీరన్న,అయిత పూజిత్, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వపాఠశాలల కు సర్వీస్ పర్సన్స్ ను నియమించాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు.**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ప్రభుత్వం పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించాలని టి.పి.టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ప్రకటణ లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై పద్నాలు గు రోజులు కావాస్తున్న పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పాఠశాల ల కు సర్వీస్ పర్సన్స్ నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగేఉపాధ్యాయ నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని,నియామకాలు పూర్తయ్యే దాకా, విద్యావాలంటీర్లను, నియమించాలన్నారు. మధ్యాహ్నభోజనకార్మికులకు పెండింగ్ గౌరవవేతనాలను చెల్లించాలని, మధ్యాహ్నభోజనపథకం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల్లో విద్యనభ్య సిస్తున్న బాలబాలికలకు ఉచిత నోట్ బుక్స్ సరఫరా చేయాలని, స్కూల్ మేనేజి మెంట్ గ్రాంట్ ముందు గానే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఏరియా జి.యం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇల్లందు సి.ఐ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను ఇల్లందు పట్టణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ మర్యాదపూర్వంగా కలిశారు. ఇల్లందు ఏరియా లోని ఉపరితల గనుల వివరాలను జి.యంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆస్తులు పరిరక్షణకు ఎల్లపుడు పోలీసుశాక వారి సహాయ సహకారాలు అందించాలని, అదే విధంగా కార్మిక వాడల్లో దొంగల సంచారం ఉన్నందున పోలీస్ వారు రాత్రి పూట గస్తి ని నిర్వహించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టూ జి.యం మల్లారపు మల్లయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, యస్.ఐ సందీప్, ప్రాతినిధ్య సంఘం ఉప అధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనారు.



# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**-జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు**
**-ప్రతి పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి**
**-శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాలలో నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై 1 తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్లోని అధికారులు,సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణకు సంభందించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సిఐ ఇంద్రశేనారెడ్డి , ఎస్సై రాణాప్రతాప్ లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి , ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# జూలూరుపాడు డోర్నకల్ రోడ్డు సైడ్ డ్రైనేజీకి గ్రీన్ సిగ్నల్

**- ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు**
**- పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలి ఎమ్మెల్యే జారే**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ, డోర్నకల్ ఆర్ అండ్ బి రహదారికి ఇటీవల మంజూరైన సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సైడ్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లో చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వం కేవలం కాగితాలపైనే డ్రైనేజీ చూపించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కృషితో డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. మండల కేంద్ర ప్రజలకు డ్రైనేజీ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం జరిగిందన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన వేగంతో పూర్తిచేయాలని సధర్ కాంట్రాక్టర్ ఉప్పతల ఏడుకొండలు ను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, సంకా శంకర్, ఫజల్ బక్స్, చలపతి, రాయల రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు అపన్న హస్తం

**-రూ 75 వేల మొక్కజొన్న విత్తనాల పంపిణీ**

గుండాల,సూర్య (మేజర్ న్యూస్)-గత మూడు నెలల క్రితం గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో పదిమంది రైతుల యాసంగి మొక్కజొన్న చేనులు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కాగా సుమారు ఐదు లక్షల నష్టం వాటిల్లింది. ఈ క్రమంలోనే సంఘటన స్థలాన్ని సందర్శించిన వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు నష్టపోయిన రైతులందరికీ మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా అందిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చి మాట ప్రకారం బైయర్ కంపెనీ, సింజంట,ర్యాలీస్, కంపెనీ కావేరి సీడ్స్, అడ్వాంటా కంపెనీల ఆధ్వర్యంలో మంగళవారం గుండాల గ్రామంలో పోతిరెడ్డిగూడెం గ్రామ రైతులకు విత్తనాలను అందజేశారు. వీటి విలువ సుమారు రూ 75 వేల విలువ ఉంటుంది ఒక్కొక్క రైతుకు ఐదు ప్యాకెట్లు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి పుల్లఖండం ఉపేందర్ రావు, కోశాధికారి అనుములు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాల నారాయణమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ నష్టపోయిన రైతులకు చేయూతనందించాలనే దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగబోయిన రామక్క మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతులకు బాసట గా నిలిచి మొక్కజొన్న విత్తనాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానాల వీరన్న,మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, మానాల ప్రణీత్, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత నాగ మల్లయ్య, తాటికొండ వీరన్న,అయిత పూజిత్, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వపాఠశాలల కు సర్వీస్ పర్సన్స్ ను నియమించాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు.**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ప్రభుత్వం పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించాలని టి.పి.టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ప్రకటణ లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై పద్నాలు గు రోజులు కావాస్తున్న పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పాఠశాల ల కు సర్వీస్ పర్సన్స్ నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగేఉపాధ్యాయ నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని,నియామకాలు పూర్తయ్యే దాకా, విద్యావాలంటీర్లను, నియమించాలన్నారు. మధ్యాహ్నభోజనకార్మికులకు పెండింగ్ గౌరవవేతనాలను చెల్లించాలని, మధ్యాహ్నభోజనపథకం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల్లో విద్యనభ్య సిస్తున్న బాలబాలికలకు ఉచిత నోట్ బుక్స్ సరఫరా చేయాలని, స్కూల్ మేనేజి మెంట్ గ్రాంట్ ముందు గానే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఏరియా జి.యం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇల్లందు సి.ఐ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను ఇల్లందు పట్టణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ మర్యాదపూర్వంగా కలిశారు. ఇల్లందు ఏరియా లోని ఉపరితల గనుల వివరాలను జి.యంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆస్తులు పరిరక్షణకు ఎల్లపుడు పోలీసుశాక వారి సహాయ సహకారాలు అందించాలని, అదే విధంగా కార్మిక వాడల్లో దొంగల సంచారం ఉన్నందున పోలీస్ వారు రాత్రి పూట గస్తి ని నిర్వహించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టూ జి.యం మల్లారపు మల్లయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, యస్.ఐ సందీప్, ప్రాతినిధ్య సంఘం ఉప అధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనారు.



# పనివేళలను పాత పద్దతిలో కొనసాగించాలి.... ఏఐటీయూసీ




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ మధ్య సింగరేణి కలరీస్ యాజమాన్యం సంస్థలో పనివేళలను మారుస్తూ సర్క్యులర్ జారీ చేసింది. దానిమీద గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘాల అభిప్రాయ సేకరణకు ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో జియం పర్సొనల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల జియంలు ఏఐటీయూసీ, ఐయన్ టియుసి నాయకులు పాల్గొన్నారు. జియం పెర్సొనల్ తెలిపిన పనివేళల మీద సమీక్ష జరిగింది. ఈ పని వేలల మార్పు వల్ల ప్రధానకార్యాలయా సిబ్బంది, అధికారులు ఇబ్బంది పడుతున్నారని, ఒంటి గంట కాగానే, సాయంత్రం 5 గంటలు కాగానే సిబ్బంది, అధికారులు తమ టేబుల్స్ ని వదలి వెళ్తున్నారని, ఆరోజు జరగాల్సిన పని కుంటుపడుతూ మరుసటిరోజు కు వాయిదా పడుతుందని, జూనియర్ అధికారులు కూడా వెళ్లిపోవడం వల్ల అధికారులు దూర ప్రాంతాలనుండి వచ్చిన కార్మికులకు సరైన సమాధానం చెప్పలేక పోతున్నారని, సమన్వయంతో సాఫీగా నడుస్తున్న పద్దతిని ఎందుకు కోరి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమావేశానికి హాజరయిన అధికారులను ప్రశ్నించారు. ఎక్కడో తప్పుజరిగితే అక్కడ సరి చేయకుండా సాఫీగా నడుస్తున్న వ్యవస్థను పాడుచేయవద్దన్నారు. గనుల్లో డిపార్ట్మెంట్‌లలో ఫ్రీ మస్టర్లు పడి కంపనికి నష్టం కలిగించే వారిపట్ల చర్యలు తూసుకోవాల్సింది పోయి సంక్రమంగా పనివేళల తర్వాత కూడా ఏమి ఆశించకుండా కంపెనీ పట్ల శ్రద్ధతో పనిచేస్తున్న ప్రధాన కార్యాలయ, హాస్పిటల్ సిబ్బందిని పనివేళల పేరుతొ ఇబ్బందికి గురిచేయవద్దని, సాఫీగా సాగే కార్యాలయ పనుల కు విఘాతం కలగకుండా చూడాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్, కార్పొరేట్ కార్యదర్శి యస్వీ రమణమూర్తి ఈ సమావేశంలో యాజమాన్యాన్ని కోరారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

### నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు వినతి





అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్) – స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టరేట్ చాంబర్‌లో ఆయనను కలసుకున్న జారె శాలువాతో కలెక్టర్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా పోడు భూముల సమస్యల గురించి తెలిపారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమానికి యాదవ సోదరులు డిడిల రూపంలో చెల్లించిన నగదు పెండింగ్ దశన ఉన్నందున ఆ సమస్యలు పరిష్కరించమని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిపెట్టి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వినతిపత్రం అందించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జారెతో పాటు పలువురు యాదవ సోదరులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎఐకెఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలి

### – జిల్లా అధ్యక్షులు బానోత్ ఊక్లా, రాష్ట్ర నాయకులు రాంమూర్తి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30వ తేదీన మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లానాయక్, రాష్ట్ర నాయకుడు ఉప్పరబోయినా రాంమూర్తిలు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ వద్ద ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అందరికీ అన్నం పెట్టే రైతుకు నాటి నుండి పాలకులు సున్నం పెడుతున్నారని దేశానికి రైతే వెన్నుముక అని పలుకుతూ ఆ వెన్నుముకను విరగగొడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నేడుతున్నారని అనేక ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దేశంలో రైతు అనే వానికి భరోసా లేకుండా పోయిందని బ్యాంకు రుణాలు అప్పుల బాధతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వ్యవసాయ సంక్షోభం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న కూలి ప్రజానీకంపై కూడా పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుబంధు తదితర రైతు సంక్షేమ పథకాలు పాలకులు హామీలకే పరిమితం చేశారని, రైతుబంధుతో రైతు బాగుపడింది లేదని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా అందించాలని కేంద్రంలో ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని దేశంలో వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ తరుణంలో జరిగిన గత ఉద్యమాలను సమీక్షించుకొని నూతన భవిష్యత్ కార్యాచరణకై మహబూబాద్ పట్టణంలో జూన్ 3న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని ఈ కౌన్సిల్ కు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ నాయకులు మేకల రమణ, లక్ష్మీ, పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జె.గణేష్, నాయకులు ప్రియంక పాల్గొన్నారు.

# గిరిజన లంబాడిల హక్కుల కోసం కదం తొక్కుదాం

### – చలో హైదరాబాద్ గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి వేలాదిగా తరలండి

### – ఎల్‌హెచ్‌పిఎస్ సమన్వయ కమిటీ కో– కన్వీనర్, న్యాయవాది రమేష్ నాయక్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జూలై 1 న హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళన్నాన్ని జయప్రదం చేయాలని సమన్వయ కమిటీ కో– కన్వీనర్, న్యాయవాది రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జరిగిన ఎల్‌హెచ్‌పిఎంస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్‌పిఎస్ 28 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు లంబాడి బిడ్డలు వేలాదిగా తరలి రావాలని కోరారు. గిరిజన తెగల హక్కుల కోసం 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న నంగార భేరి, ఎల్‌హెచ్‌పిఎస్ 500 జనాభా గల తండాల ప్రత్యేక గ్రామపంచాయతీలను , 10% రిజర్వేషన్లను ఇచ్చేలా గత పాలకులపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత, చరిత్ర ఎల్‌హెచ్‌పిఎస్‌కు ఉందని తెలిపారు. అదేస్ఫూర్తితో భారతదేశ వ్యాప్తంగా 18 కోట్ల మంది బంజారాలు మాట్లాడే గోర్ బోలినీ (లంబాడీల భాషను) 8వ షెడ్యూల్లో చేర్చడానికి తండాలలో మౌలిక సదుపాయాలు పెంచడం కోసం గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై జీవో నెం.3 పునరుద్ధరణ ఏజెన్సీలో 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే కేటాయించాలని కోరారు. ఏజెన్సీ చట్టాల అమలుకై రానున్న కాలంలో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని అందుకు జూలై 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని బంజారా సమాజమంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్ని పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు మోహన్‌నాయక్, నాగేశ్వరరావునాయక్, మాలోత్ రమేష్, రవి, సురేష్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### – ఒకేదఫా రూ.2లక్షల రుణమాఫీ హర్షణీయం

అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్) – రైతులకు ఒకేదఫా రూ.2లక్షల రుణమాఫీ చేయడం హర్షణీయమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర రైతులకు ఒకేసారి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తానని సీఎం ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు, రైతుల కోసం నిరంతరం పనిచేసే సమర్థవంతమైన ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రైతుల పాలిటి కల్పతరువుగా మారిందని, కాంగ్రెస్ అన్నమాట ప్రకారం రుణమాఫీ చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, తుమ్మా రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, కేదర్‌నాద్, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం 26, జూన్ 2024

# కలెక్టర్‌నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ



**– పలు సమస్యలు గురించి కలెక్టర్‌కి మెమోరాండం అందచేత**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ జితేష్‌నీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కి పలు సమస్యలు వివరిస్తూ మెమోరాండం అందచేశారు. ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని, గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444, 817, 999, 727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యియో అదేవిధంగా చేయాలని కోరారు. మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని, పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ మున్నూరుక్షాపు అధ్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ, మండల ఓబీసీ అధ్యక్షులు బి.ఎన్ చారి, కట్ట సోమయ్య, సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జెలీల్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు, ఇమ్మాన్యుల్, రామ్ నాయక్, యూత్ నాయకులు యమ్మన భనుతేజ, తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించండి



**– జిల్లా కలెక్టర్, సింగరేణి డివై జీఎంలకు వినతి పత్రాలు అందజేసిన శ్రీనివాసరెడ్డి**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు లో డమ్మీ చేసి నిలిపివేసిన సింగరేణి మంచినీళ్లు తిరిగి ప్రజలకు అందించాలని, వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించాలని 23వ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, సింగరేణి సివిల్ డివై జీఎం ఎం రమేష్ ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 60 సంవత్సరముల నుండి సింగరేణి కార్మిక ప్రాంతమైన కూలి లైన్ బస్తి ఏరియా ప్రజలకు అందుతున్న సింగరేణి మంచినీళ్లను ఎంజీ రోడ్ దుర్గా టాకీస్ ప్రాంతంలో లీకేజ్ నీళ్లు రోడ్డుపైపోతున్నాయ అనే నెపంతో సింగరేణి అధికారులు మెయిన్ పైప్ లైన్ కు డమ్మీ చేసి నీళ్లు బందు చేశారన్నారు. దీనితో ఒకపక్క కిన్నెరసాని నీళ్లు సకాలంలో రాక మరోపక్క సింగరేణి మంచినీళ్లు అందక 23 వ వార్డు కూలీ లైన్ డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లైన్, కుప్పాల మల్లమ్మ లైన్ తదితర ఏరియాలకు వస్తున్న సింగరేణి మంచినీళ్లు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించి ప్రతిరోజు మంచి నీళ్లు అందించాలని జిల్లా కలెక్టర్ , సింగరేణి సివిల్ డివై జీఎం లను కోరుతూ వార్డుప్రజల సంతకాలు, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇరువురి అధికారులకు విడివిడిగా సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వార్డుల్లో 76 జీవో ద్వారా దరఖాస్తు చేసుకున్న సుమారు రెండువేల పైచిలుకు లబ్ధిదారులకు తక్షణమే పట్టాలు అందించాలని, ఆసరా పెన్షన్లు సకాలంలో అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పెన్షన్లు ప్రతి నెల మొదటి వారంలో ఇచ్చే విధంగా చేయాలని కోరారు. నూతన పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు ఇంటి స్థలాలు అర్హులందరికీ అందించాలని, జిల్లా కలెక్టర్‌కి శ్రీనివాస్ రెడ్డి విన్నవించారు. సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ , సింగరేణి సివిల్ డివైజియం ఇరువురు మంచినీటి సమస్యతో పాటు ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తామని అదేవిధంగా త్వరలోనే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చటం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.

# 19వ వార్డులో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – నేషనల్ సికిల్ సెల్ ఎనిమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మేదరబస్తీ 19వ వార్డులో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సదస్సులో ఆ వార్డ్ కౌన్సిలర్ బండి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా 6 నెలల వయసులో ప్రారంభమవుతుందని, అవి ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి భిన్నంగా ఉంటాయని, అవి కాలక్రమమైన మారవచ్చునని తెలిపారు.సికిల్ సెల్ అనీమియా రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడల నొప్పి లేదా విపరీతమైన నొప్పి, చేతులు, కాళ్లు వాపులు కలుగుతాయని, శరీరంలో ఇన్ఫెక్షన్లు తరచుగా సంభవిస్తాయని, పెరుగుదల లో జాప్యం లాంటి వ్యాధులు కలుగుతాయని లక్షణాలను ప్రజలకు వివరించారు. కావున సికిల్ సేల్ అనీమియా ను మన దరిదాపులో రాకుండా ఉండాలంటే నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని,శరీరంలో హిమోగ్లోవిన్ (రక్తం)కు మేలు జరిగే పండ్లను తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ దేవేంద్ర అంగన్వాడీ టీచర్స్ ,అంగన్వాడి ఆయాలు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 10వ వార్డ్ రాజీవ్ గాంధీ కాలనీలో తీరిన దాహార్తి

**-ఎమ్మెల్యే కూననేని ఆధ్వర్యంలో త్వరలో ఇంటింటికి పంపు**

**-కాలనీకి మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకున్న కౌన్సిలర్ పద్మ**





**-బోర్ పంపు నీళ్లు ప్రారంభించి బిందెత్తిన కౌన్సిలర్ మునిగడప పద్మ**

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్‌న్యూస్) –కొత్తగూడెం మున్సిపాలిటీపరిధిలోని 10వ వార్డు రాజీవ్‌గాంధీ కాలనీలో కొత్త బోర్ పంపు నిర్మాణాన్ని చేపట్టి బోర్ పంపు నీళ్లను ప్రజలకి బిందెలతో మంచి నీళ్లు రాజీవ్ గాంధీ కాలనీ ప్రజల దాహార్తిని ఆ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ తీర్చారు. ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాజీవ్ గాంధీ కాలనీ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో కాలనీవాసుల మంచినీటి కష్టాలు తీర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న 6 నెలల్లో ప్రతి ఇంటికి పంపు కలెక్షన్ ఇచ్చేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రజల చిరకాల కోరిక, ఆడపడుచుల మంచినీటి కష్టాలు తీర్చిన రోజు ఎమ్మెల్యే కూనంనేని ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఆమె అన్నారు. వార్డులో బోర్ పంపు కు సహకరించిన మున్సిపల్ అధికారులకు ,కౌన్సిల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త బోరు వేయించి మంచినీటి కష్టాలు తీర్చినందుకు రాజీవ్ గాంధీ కాలనీవాసులు ఎమ్మెల్యే కూనంనేని కి, కౌన్సిలర్ మునిగడప పద్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు ,సబ్బన పాపారావు, గుంజ వెంకన్న ,కిరణ్, బుచ్చి రాములు. మహిళలు కెతమ్మ ,ఉమ ,పోచమ్మ, ఎల్లమ్మ, పరిమళ ,భవాని ,దేవి, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎద్దులు దానం చేసిన రేగళ్ళ సోమ రాజుకుటుంబం

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–హైదరాబాదు చెందిన గో విశ్వ కళ్యాణ్ సంరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ గ్రామానికి చెందిన సోమరాజు కుటుంబం స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సమక్షంలో నల్గొండ జిల్లా నకిరేకల్ కి చెందిన రైతులకు ఎద్దులను(గో సంతతి) దానం చేయడం జరిగింది. ఈ సంస్థ భాగ్యనగరం కేంద్రం గా గో అధారిత వ్యవసాయం, గో అధారిత ఉత్పత్తుల గురించి సెమినార్లు పెడుతూ రైతులలో గో సంతతి కాపాడటం వల్ల మానవాళికీ, పర్యావరణానికీ ఉన్న ఉపయోగాల గురించి అవగాహణ కల్పిస్తుంటారు. ఎద్దులతో వ్యవసాయం చేయ్యాలనే ఆసక్తి ఉన్న రైతులకు ఎద్దులను ఇవ్వడం చేస్తుంటారు అందులో భాగంగానే రేగళ్ళ గ్రామానికి చెందిన సోమరాజు కుటుంబం గో దానం చేయడానికి ముందుకు వచ్చారు. మూడు ఎద్దులను చుంచుపల్లి మండలం విధ్యానగర్ కాలనీ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద వేద పండితులు గోపూజ నిర్వహించి విశ్వహిందూ పరిషత్ సభ్యులు , కొత్తగూడెం నగర ప్రముఖల సమక్షంలో గో సంతతిని (ఎద్దులు) నకిరేకల్ రైతులకు అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గో విశ్వ కళ్యాణ సంరక్షణా సమితి అధ్యక్షులు బోయపల్లి ప్రభాకర్ రెడ్డి , విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత , కొత్తగూడెం ధర్మరక్షక్ అగుళ్ళ సుజాత , రమాదేవి (వికాసతరంగిని), బ్రాహ్మణ సమాఖ్య తాడిమట్టి శ్రీనివాస్, వర్ధన్ రావు , ఇ ఎన్ యమ్ డి సత్యనారాయణ, శ్రీధర్ రావు, గుమలాపురం సత్యనారాయణ, అనేక మంది నగర ప్రముఖులు పాల్గొన్నారు.





# కలెక్టర్‌నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ



– పలు సమస్యలు గురించి కలెక్టర్‌కి మెమోరాండం అందచేత

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ జితేష్‌నీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కి పలు సమస్యలు వివరిస్తూ మెమోరాండం అందచేశారు. ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని, గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444, 817, 999, 727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యయో అదేవిధంగా చేయాలని కోరారు. మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని, పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ మున్నూరుక్షాపు అద్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ, మండల ఓబీసీ అద్యక్షులు బి.ఎన్ చారి, కట్ట సోమయ్య, సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జెలీల్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు, ఇమ్మాన్యల్, రామ్ నాయక్, యూత్ నాయకులు యమ్మన భనుతేజ, తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించండి



– జిల్లా కలెక్టర్, సింగరేణి డివై జీఎంలకు వినతి పత్రాలు అందజేసిన శ్రీనివాసరెడ్డి



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు లో డమ్మీ చేసి నిలిపివేసిన సింగరేణి మంచినీళ్లు తిరిగి ప్రజలకు అందించాలని, వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించాలని 23వ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, సింగరేణి సివిల్ డివై జీఎం ఎం రమేష్ ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 60 సంవత్సరముల నుండి సింగరేణి కార్మిక ప్రాంతమైన కూలి లైన్ బస్తి ఏరియా ప్రజలకు అందుతున్న సింగరేణి మంచినీళ్లను ఎంజీ రోడ్ దుర్గా టాకీస్ ప్రాంతంలో లీకేజ్ నీళ్లు రోడ్డుపైపోతున్నాయ అనే నెపంతో సింగరేణి అధికారులు మెయిన్ పైప్ లైన్ కు డమ్మీ చేసి నీళ్లు బందు చేశారన్నారు. దీనితో ఒకపక్క కిన్నెరసాని నీళ్లు సకాలంలో రాక మరోపక్క సింగరేణి మంచినీళ్లు అందక 23 వ వార్డు కూలీ లైన్ డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లైన్, కుప్పాల మల్లమ్మ లైన్ తదితర ఏరియాలకు వస్తున్న సింగరేణి మంచినీళ్లు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించి ప్రతిరోజు మంచి నీళ్లు అందించాలని జిల్లా కలెక్టర్ , సింగరేణి సివిల్ డివై జీఎం లను కోరుతూ వార్డుప్రజల సంతకాలు, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇరువురి అధికారులకు విడివిడిగా సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వార్డుల్లో 76 జీవో ద్వారా దరఖాస్తు చేసుకున్న సుమారు రెండువేల పైచిలుకు లబ్ధిదారులకు తక్షణమే పట్టాలు అందించాలని, ఆసరా పెన్షన్లు సకాలంలో అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పెన్షన్లు ప్రతి నెల మొదటి వారంలో ఇచ్చే విధంగా చేయాలని కోరారు. నూతన పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు ఇంటి స్థలాలు అర్హులందరికీ అందించాలని, జిల్లా కలెక్టర్‌కి శ్రీనివాస్ రెడ్డి విన్నవించారు. సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ , సింగరేణి సివిల్ డివైజియం ఇరువురు మంచినీటి సమస్యతో పాటు ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తామని అదేవిధంగా త్వరలోనే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చటం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.

# 19వ వార్డులో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – నేషనల్ సికిల్ సెల్ ఎనిమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మేదరబస్తీ 19వ వార్డులో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సదస్సులో ఆ వార్డ్ కౌన్సిలర్ బండి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా 6 నెలల వయసులో ప్రారంభమవుతుందని, అవి ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి భిన్నంగా ఉంటాయని, అవి కాలక్రమమైన మారవచ్చునని తెలిపారు. సికిల్ సెల్ అనీమియా రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడల నొప్పి లేదా విపరీతమైన నొప్పి, చేతులు, కాళ్లు వాపులు కలుగుతాయని, శరీరంలో ఇన్ఫెక్షన్లు తరచుగా సంభవిస్తాయని, పెరుగుదల లో జాప్యం లాంటి వ్యాధులు కలుగుతాయని లక్షణాలను ప్రజలకు వివరించారు. కావున సికిల్ సేల్ అనీమియా ను మన దరిదాపులో రాకుండా ఉండాలంటే నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని,శరీరంలో హిమోగ్లోవిన్ (రక్తం)కు మేలు జరిగే పండ్లను తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. ఈ



కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ దేవేంద్ర అంగన్వాడీ టీచర్స్ ,అంగన్వాడి ఆయాలు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 10వ వార్డ్ రాజీవ్ గాంధీ కాలనీలో తీరిన దాహార్తి

-ఎమ్మెల్యే కూనంనేని ఆధ్వర్యంలో త్వరలో ఇంటింటికి పంపు

-కాలనీకి మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకున్న కౌన్సిలర్ పద్మ





-బోర్ పంపు నీళ్లు ప్రారంభించి బిందెత్తిన కౌన్సిలర్ మునిగడప పద్మ

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్‌న్యూస్) –కొత్తగూడెం మున్సిపాలిటీపరిధిలోని 10వ వార్డు రాజీవ్‌గాంధీ కాలనీలో కొత్త బోర్ పంపు నిర్మాణాన్ని చేపట్టి బోర్ పంపు నీళ్లను ప్రజలకి బిందెలతో మంచి నీళ్లు రాజీవ్ గాంధీ కాలనీ ప్రజల దాహార్తిని ఆ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ తీర్చారు. ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాజీవ్ గాంధీ కాలనీ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో కాలనీవాసుల మంచినీటి కష్టాలు తీర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న 6 నెలల్లో ప్రతి ఇంటికి పంపు కలెక్షన్ ఇచ్చేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రజల చిరకాల కోరిక, ఆడపడుచుల మంచినీటి కష్టాలు తీర్చిన రోజు ఎమ్మెల్యే కూనంనేని ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఆమె అన్నారు. వార్డులో బోర్ పంపు కు సహకరించిన మున్సిపల్ అధికారులకు ,కౌన్సిల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త బోరు వేయించి మంచినీటి కష్టాలు తీర్చినందుకు రాజీవ్ గాంధీ కాలనీవాసులు ఎమ్మెల్యే కూనంనేని కి, కౌన్సిలర్ మునిగడప పద్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు ,సబ్బన పాపారావు, గుంజ వెంకన్న ,కిరణ్, బుచ్చి రాములు. మహిళలు కెతమ్మ ,ఉమ ,పోచమ్మ, ఎల్లమ్మ, పరిమళ ,భవాని ,దేవి, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎద్దులు దానం చేసిన రేగళ్ళ సోమ రాజుకుటుంబం

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–హైదరాబాదు చెందిన గో విశ్వ కళ్యాణ్ సంరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ గ్రామానికి చెందిన సోమరాజు కుటుంబం స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సమక్షంలో నల్గొండ జిల్లా నకిరేకల్ కి చెందిన రైతులకు ఎద్దులను(గో సంతతి) దానం చేయడం జరిగింది. ఈ సంస్థ భాగ్యనగరం కేంద్రం గా గో అధారిత వ్యవసాయం, గో అధారిత ఉత్పత్తుల గురించి సెమినార్లు పెడుతూ రైతులలో గో సంతతి కాపాడటం వల్ల మానవాళికీ, పర్యావరణానికీ ఉన్న ఉపయోగాల గురించి అవగాహణ కల్పిస్తుంటారు. ఎద్దులతో వ్యవసాయం చేయ్యాలనే ఆసక్తి ఉన్న రైతులకు ఎద్దులను ఇవ్వడం చేస్తుంటారు అందులో భాగంగానే రేగళ్ళ గ్రామానికి చెందిన సోమరాజు కుటుంబం గో దానం చేయడానికి ముందుకు వచ్చారు. మూడు ఎద్దులను చుంచుపల్లి మండలం విధ్యానగర్ కాలనీ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద వేద పండితులు గోపూజ నిర్వహించి విశ్వహిందూ పరిషత్ సభ్యులు , కొత్తగూడెం నగర ప్రముఖల సమక్షంలో గో సంతతిని (ఎద్దులు) నకిరేకల్ రైతులకు అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గో విశ్వ కళ్యాణ సంరక్షణా సమితి అధ్యక్షులు బోయపల్లి ప్రభాకర్ రెడ్డి , విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత , కొత్తగూడెం ధర్మరక్షక్ అగుళ్ళ సుజాత , రమాదేవి (వికాసతరంగిని), బ్రాహ్మణ సమాఖ్య తాడిమట్టి శ్రీనివాస్, వర్దన్ రావు , ఇ ఎన్ యమ్ డి సత్యనారాయణ, శ్రీధర్ రావు, గుమలాపురం సత్యనారాయణ, అనేక మంది నగర ప్రముఖులు పాల్గొన్నారు.





# సింగరేణి ఐటి నెట్ వర్క్ మానేజ్మెంట్ సిబ్బంది మెరుపు సమ్మె

**– వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలి–ఏఐటీయూసీ.**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఐటి నెట్వేర్క్ లో ఉన్న షుమారు 80 మంది ఉద్యోగులు మంగళవారం తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం మెరుపు సమ్మెకు దిగారు. ఓం సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైద్రాబాద్ సంస్థ కాంట్రాక్ట్ పద్దతిలో సింగరేణికి అన్యూ వల్ మయింటేనాన్సు ద్వారా ఐటి నెట్వేర్క్ సేవలు అందిస్తుంది. గత కొంతకాలంగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ కాంట్రాక్ట్‌ను మరల ఓం సిస్టం వారే దక్కించుకున్నారు కానీ గతంలో లాగా సిబ్బందికి జీతభత్యాలు, క్యాజువల్ లీవ్‌లు, పని గంటల తరువాత హాజరైన సందర్భంలో ఇచ్చే బెనిఫిట్‌లను ఈ కాంట్రాక్ట్ అవార్డ్‌లో పొందుపరచక పోవడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నామని వారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకత్వానికి తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను తీర్చడానికి యాజమాన్యం కూడా సహకరించాలని జియం ఐటీని ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, యస్వీ రమణమూర్తి కోరారు. రేపు హైదరాబాద్ లో ఏఐటీయూసీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమార్, ఐటీ నెట్వేర్క్ సిబ్బంది, ఓం సిస్టమ్ వారితో చర్చించనున్నట్లు వారు తెలిపారు.

# కేంద్ర బొగ్గుగనుల మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బిఎంఎస్ బృందం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర బొగ్గు గనుల శాఖామాత్యులు జి. కిషన్‌రెడ్డిని అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ప్రతినిధి బృందం కే.లక్ష్మారెడ్డి నాయకత్వంలో డిల్లిలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు, పెన్షన్, సురక్ష ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. బొగ్గు పరిశ్రమ కార్మికుల పెన్షన్ ఫండ్‌లో ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ కు 15,000 వేతనం మీద 1.16% కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విధంగా నిధులను జమ చేయాలని, ఈ విషయం ఆర్థిక మంత్రితో మాట్లాడాలని బృందం కోరారు. ఈ కార్యక్రమంలో ఎబికెఎంఎస్ అధ్యక్షులు టికేశ్వర్ సింఘ్, ప్రధాన కార్యదర్శి సుధీర్ ఘుర్దే, సంఘటనా కార్యదర్శి అశోక్ మిశ్రా, కార్యవర్గ సభ్యులు సుష్మిత పటేల్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్ ను అప్పగించిన పోలీసులు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇటీవల ఇల్లందు పట్టణంలోని కొందరు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో సిఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రేస్ చేసి తిరిగి వారికి అప్పగించారు.



# అలనాటి ఎమర్జెనీకి వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో నిరసన





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రంగకిరణ్ ఆధ్యర్యంలో భారతదేశంలో అలనాటి ఎమర్జెన్సికి వ్యతిరేకంగా బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులూ సారంగుల అమర్‌నాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సి ప్రకటించారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్యంపై చీకటిరోజుగా ఒక మాయని మచ్చ అని అన్నారు. కేవలం తన స్వార్ద రాజకీయ జీవితం కోసం రాజ్యాంగాన్ని అవమానపరిచి ఏకపక్షంగా అత్యవసర స్థితిని విధించిన 1975–77 మధ్యకాలంలోని 21–నెలలు ఏమర్జెన్సిని వ్యతిరేకించిన వారిపై నియంతగా వ్యవరిస్తూ జైలుకు పంపారని పెర్కున్నారు. ఎమర్జెన్సీ అనేది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలాలలో ఒకటి, భవిష్యత్తులో మరల ఇలాంటి రోజులు రాకుండా ఉండాలంటే ఈ నినాదాన్ని ఎప్పటికి మరచిపోకూడదని ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తు వారిని చైతన్యపరచాలని కార్యకర్తలను సూచించారు. అనతరం పార్టీ కార్యాలయం నందు మొక్కలు నాటారు. తదనంతరం నాయకులూ నల్ల బ్యార్జిలులు ధరించి నిరసన ర్యాలిగా వెళ్లి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల అంబేద్కర్ గారి విగ్రహనిని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమలోపార్లమెంట్ కన్వినర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,జిల్లా ఉపఅధ్యక్షులు ఎర్రం రాజు బెహెర, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బైని నిర్మల, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గోడుగు శ్రీధర్, పోడియం బాలరాజు, కొత్తగూడెం నియేజికవర్గ కన్వినర్ తిమ్మిరినరెంద్రబాబు,పిల్లి రాజేశ్వరరావు గమలపురం సత్యనారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులూ మావునూరి మాధవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, జిల్లా నాయకులూ రాష్ట్ర నాయకులూ వివిధ మండలాల అద్యక్షులు పాల్గొన్నారు.





# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**–జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై మంగళవారం అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా 25వ వార్డులోని ఆరోగ్యలక్ష్మి సెంటర్‌లో కౌన్సిలర్ సహేరా బేగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా, వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని తెలిపారు. గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. కాబట్టి అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు , సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హెల్త్ విజిటర్స్ ఏఎన్ఎంలు, ఆశాలు విరివిగా పాల్గొని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టాలని ముమ్మరంగా ప్రచారం చేశారు.

# గ్రామ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్న ఐఎన్‌టియుసి ఎండి.రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – చుంచుపల్లి మండల పరిధిలోని ధన్బాద్ గ్రామపంచాయతీ సమస్యల నిలయంగా మారిందని పలుసార్లు దినపత్రికల్లో ప్రచురించిన ఉన్నత అధికారులు మాత్రం నిమ్మకి నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు గ్రామంలో పర్యటన చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇది వర్షాకాలం కావడంతో 30 సంవత్సరాల క్రితం ఓకే యాంగ్లర్‌పై కట్టిన బ్రిడ్జ్ (మోరి) ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, ఎప్పుడూ స్కూల్ పిల్లలతో వాహనచోదకులతో రద్దీగా ఉండే ప్రదేశం ఏ సమయంలో అయినా బ్రిడ్జి కూలిపోవచ్చునని, భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడా లేకపోలేదన్నారు. ఎవరికి చెప్పినా లాభం లేకపోవడంతో ధన్బాద్ ఏరియా గ్రామస్తులంతా కలిసి ఎండి రజాక్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన రజాక్ వచ్చి బ్రిడ్జిని పరిశీలించారు. విషయం తెలుసుకుని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీన్స్ సునీల్, నగేష్,కీర్తి కుమార్, నందన్, గోపి, భూక్య శ్రీదేవి, ప్రేమ్ కుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన నూతన రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, రాష్ట్ర పౌర సరఫరా శాఖ మాత్యులు ఉత్తంకుమార్‌రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాతని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులకు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన దాల్ మిల్స్ కార్యవర్గాన్ని రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేవన్ చైల్ పర్సన్ కాల్వ సుజాత అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొదుమూరి శ్రీనివాస్‌రావు , కొత్తగూడెం, బిక్కుమళ్ల శ్రీధర్ , తాండూరు, వైస్ ప్రెసిడెంట్లు తీరాలప్రవీణ్, కటకం వీరేందర్, కోశాధికారి అభిషేక్ అగ్రవాల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# మత విశ్వాసాలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదు





### –గత పదేళ్ల పాలనలో ఆర్ఎస్ఎస్ హిందూ రాజ్యం
### –స్థాపన లక్ష్యంగానే బిజెపి నాయకుల ప్రయాణం
### –ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మత విశ్వాసాలకు సిపిఎం వ్యతిరేకం కాదని అది వ్యక్తిగత విషయమని ప్రతి ఒక్కరి మతస్తుల విశ్వాసాలను సిపిఎం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోదులబండ గ్రామంలో కట్టెకోల కోదండం 40 వ వర్ధంతి సందర్భంగా అంతోటి లక్ష్మయ్య నగర్లో జరుగుతున్న పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతు లలో రెండవ రోజు మతం మతోన్మాదం అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు.పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూ మనిషికి కష్టాలు,బాధలు ఎదురైనప్పుడు వాటి నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందేందుకు మత విశ్వాసం పేరుతో అతీంద్రియ శక్తిని నమ్ముకుంటారన్నారు.ప్రతి మతాన్ని కొలవడానికి ఆచార సాంప్రదాయాల వ్యవస్థ ఉంటుందని, కొలవడానికి గుడి, మధ్యవర్తిగా పూజారి ఉంటాడని,ఒక గ్రంథం ఉంటుందని అన్నారు. హిందూమతంలో ముక్కోటి దేవతలు, దశావతారాలు ఉంటాయని హిందూ మతం అనేది ఒక జీవన విధానం అన్నారు.ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏదో శక్తి ప్రభావం ఉందని ప్రజలు అజ్ఞానంగా విశ్వసిస్తారన్నారు.అదే మతంగా ఆచరిస్తారన్నారు. కమ్యూనిస్టులు భౌతిక వాదులని మాత్రం రుజువుకు నిలబడేదే భౌతిక వాదమని నమ్ముతారన్నారు.కానీ బాధలు, భ్రమలలో నుంచి పుట్టేది భావవాదమన్నారు. మతం అనేది మత్తుమందు లాంటిదని కారల్ మార్క్స్ వందల సంవత్సరాల క్రిందటే సూత్రీకరించారన్నారు. అనేక మతస్తులు భావవాదానికి బానిసలు అవుతారన్నారు.కష్టాలు బాధలు లేని సమాజాన్ని నిర్మిస్తే మతం అనేది అవసరమే ఉండదన్నారు. అటువంటి సమాజ నిర్మాణానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ కృషి చేస్తారన్నారు. కొంతమంది మత చాందసవాదులు తమ మతమే గొప్పదని ప్రతి ఒక్కరు తమ మత ఆచార సాంప్రదాయాలను కచ్చితంగా ఆచరించాలని ఆదేశాలు జారీ చేస్తూ మనుషుల మధ్య విద్వేషాలను రెచ్చగొడతారన్నారు. వ్యక్తుల జీవన విధానం మతాన్ని బట్టి ఉండాలని, దేవుడు సర్వోన్నతుడని, అన్ని ఆయనే నడిపిస్తాడని నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లాగా మత రాజ్యపాలన కొనసాగిస్తుంటారన్నారు. ఎదుటివారిది బూటకపు మతమని మాది మాత్రమే ఒరిజినల్ అంటూ ప్రజలను నమ్మిస్తూ మతం పేరుతో మారనహోమం సృష్టిస్తారన్నారు. ఆ క్రమంలో హేతువాదులు, శాస్త్రీయ ఉద్యమకారులపై దాడులు హింసకు పాల్పడతారన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగిస్తూ ఇతర మతాల భావజాలంపై దాడులకు పూనుకుంటారన్నారు. ఈ విషయంలో బిజెపి హిందూ మతోన్మాదాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చన్నారు. కమ్యూనిస్టులు మాత్రం అందుకు భిన్నంగా అన్ని మతాలను సమానంగా గౌరవించాలని, రాజకీయాల నుండి మతాన్ని వేరు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడుతారన్నారు. కేంద్రంలో బిజెపి గత పదేళ్ల పాలనలో మతం మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ ఎజెండాగా ఉన్న హిందూ మత రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు.అందులో భాగంగా గత అనేక ఏళ్లుగా వేలాదిమంది మేధావులు, ప్రొఫెసర్లు,శాస్త్రీయ విజ్ఞానవంతులు సాధించిన ఫలితాలను,చరిత్రను వక్రీకరిస్తూ హిందూమత ప్రాచీన ఔన్నత్యాన్ని కీర్తించేలా,ముస్లింల పట్ల హేయ భావం కలిగించేలా విద్యా వ్యవస్థలో పెన మార్పులు తీసుకొచ్చారన్నారు. సున్నితమైన విద్యార్థుల యువత మనసులను మలినం చేసేలా,మత భావాలను ప్రేరేపించేలా పాఠ్యాంశాలను ప్రచురించడం దుర్మార్గమన్నారు. గాంధీని చంపిన గాడ్సే చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియకుండా బిజెపి మతోన్మాదులు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే గత పదేళ్ల కాలంలో విద్యార్థుల వేషధారణ,ప్రజల ఆహారపు అలవాట్లు వంటి అనేక అంశాలపై పెద్ద దుమారం లేపుతూ ఆర్ఎస్ఎస్ గుండాలు,గోరక్షక దళాల పేరుతో ముస్లింలపై దాడులకు పాల్పడ్డారన్నారు.రైతులు, కూలీలు,కార్మికులు అనేక రంగాలు,వర్గాలకు చెందిన ప్రజా సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించకుండా ప్రజలను మతం పేరుతో ఉన్మాదాలను ప్రేరేపిస్తూ ప్రజా సంపదను పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ బిజెపి ప్రభుత్వం లూటీ చేస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో కమ్యూనిస్టులు దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, ప్రజలకు సేవలు అందించడంలో అగ్రగామిగా నిలవాలని,రాజకీయ సైద్ధాంతిక అవగాహనతో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలనిన్నారు. విద్యార్థులు,యువతను ఆకర్షించే అనేక కార్యక్రమాలను నిర్వహించి కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం పార్టీ నిర్మాణం అనే అంశంపై పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి క్లాస్ బోధించారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాలను నిర్మించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలను రూపొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైన ఎత్తుగడలను రూపొందించుకొని అధిక స్థానాలను గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతులకు ప్రజలకు సాగునీటి, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మొదటి ప్రాధాన్యతగా పాలేరు రిజర్వాయర్ కు మాత్రమే నీటిని తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు,కట్టెకోల వెంకన్న,రచ్చ నరసింహారావు,దుగ్గి వెంకటేశ్వర్లు,భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి,మారుతి కొండలరావు,వల్లంచెట్ల భాస్కరరావు,ఆలగడప అంజయ్య,మందడపు మురళీకృష్ణ,దేగల వెంకటేశ్వరరావు,ఇంటూరి అశోక్,ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, రాసాల నవీన్,పొన్నం శివరాజు,శీలం అప్పారావు, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, బోదులబండ గ్రామ శాఖ కార్యదర్శి చింతలపాటి భాస్కర్,అనంతు ఎల్లయ్య, కొలదళ సీతారాములు, ఆలకుంట సీతారామారావు, పొట్ట పింజర స్టాలిన్, వెంకటేశ్వర్లు,నల్లగొండ శ్రీనివాస్ రావు,భూక్య జ్యోతి,ఎలమద్ది లెనిన్, బొడ్డు మధు,వాసంశెట్టి నరసయ్య,మీగడ లింగరాజు,పోతనబోయిన పెరుమాళ్ళు,మారుతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు తూములు మరమ్మతులు చేపట్టండి

### –లీక్లను అరికట్టి ఆయకట్టు రైతాంగంను ఆదుకోండి
### –చెరువుమాధారం రైతులు డీఈఈ కి వినతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువుమాధారం చెరువు తూములకు మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ డీఈఈ మన్మ ధరావు కు ఆయకట్టు రైతాంగం వినతి పత్రం అందించారు. మండలం లోని చెరువుమాధారం చెరువు కు ఉన్న తూములు మరమ్మతులకు నోచుకోక చెరువు నీరంతా వృధా గా పోతుందన్నారు.అదే విధంగా నందిగామ బ్రాంచి కెనాల్ రెగ్యూలేటర్ షట్టర్లు శిథిలావస్థలో ఉండటం వలన చెరువు నీరంతా ఏపీకి వృధా గా పోతుందని అన్నారు.వెంటనే కొత్త షట్టర్లు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతాంగం ను ఆదుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున్న చెరువు కు వచ్చే నీటిని నిల్వ చేసేందుకు లీక్ లు కాకుండా తూములు,రెగ్యూలేటర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు. డిఈఈ సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల ప్రతినిధులు అమర గాని ఎల్లయ్య,ఇంతియాజ్, లక్ష్మీనరసయ్య,మస్తాన్,ఎం నాగేశ్వరరావు, బూడిద బ్రహ్మం,పాలకుర్తి బోడయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం

### –సులభ కాంప్లెక్స్‌కు స్థలం పరిశీలించిన
### –ఎంపీడీవో.యం.ఎర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రజల సౌకర్యార్థం ప్రతీ మండలం లో సులభ కాంప్లెక్స్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఇప్పటికే ప్రధాన సెంటర్ లో ఉండటంతో,నూతనంగా నిర్మించనున్న ఆర్టీసీ బస్టాండ్ స్థలం కు సమీపంలో నిర్మించేందుకు మంగళవారం స్థలం ను ఎంపీడీవో యం.యర్రయ్య పరిశీలించారు.కాగా 100 గజాల స్థలంలో సులభ కాంప్లెక్స్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులు భావించారు. కాగా పంచాయతీ కి చెందిన 100 గజాల స్థలం ను ఎంపిక చేశారు.సులభ కాంప్లెక్స్ కు దాదాపు రూ.2.10 లక్షలు మాత్రమే ఇస్తుంది. మిగితా సొమ్ము ను స్థానిక గ్రామపంచాయతీ. నిధులు తో నిర్మించాలని అదేశాలు జారీ చేశారు.కాగా అందుకు సంబంధించిన నిధులు పంచాయతీ దగ్గర లేవని... నిధులు సమకూర్చటం కష్టమని అధికారులు పేర్కొన్నారు.ఇదే విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినటు తెలిసింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత విశ్వాసాలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదు

## -గత పదేళ్ల పాలనలో ఆర్ఎస్ఎస్ హిందూ రాజ్యం
## -స్థాపన లక్ష్యంగానే బిజెపి నాయకుల ప్రయాణం
## -ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మత విశ్వాసాలకు సిపిఎం వ్యతిరేకం కాదని అది వ్యక్తిగత విషయమని ప్రతి ఒక్కరి మతస్తుల విశ్వాసాలను సిపిఎం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోదులబండ గ్రామంలో కట్టెకోల కోదండం 40 వ వర్ధంతి సందర్భంగా అంతోటి లక్ష్మయ్య నగర్లో జరుగుతున్న పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతు లలో రెండవ రోజు మతం మతోన్మాదం అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు.పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూ మనిషికి కష్టాలు,బాధలు ఎదురైనప్పుడు వాటి నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందేందుకు మత విశ్వాసం పేరుతో అతీంద్రియ శక్తిని నమ్ముకుంటారన్నారు.ప్రతి మతాన్ని కొలవడానికి ఆచార సాంప్రదాయాల వ్యవస్థ ఉంటుందని, కొలవడానికి గుడి, మధ్యవర్తిగా పూజారి ఉంటాడని,ఒక గ్రంథం ఉంటుందని అన్నారు. హిందూమతంలో ముక్కోటి దేవతలు, దశావతారాలు ఉంటాయని హిందూ మతం అనేది ఒక జీవన విధానం అన్నారు.ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏదో శక్తి ప్రభావం ఉందని ప్రజలు అజ్ఞానంగా విశ్వసిస్తారన్నారు.అదే మతంగా ఆచరిస్తారన్నారు. కమ్యూనిస్టులు భౌతిక వాదులని మాత్రం రుజువుకు నిలబడేదే భౌతిక వాదమని నమ్ముతారన్నారు.కానీ బాధలు, భ్రమలలో నుంచి పుట్టేది భావవాదమన్నారు. మతం అనేది మత్తుమందు లాంటిదని కారల్ మార్క్స్ వందల సంవత్సరాల క్రిందటే సూత్రీకరించారన్నారు. అనేక మతస్తులు భావవాదానికి బానిసలు అవుతారన్నారు.కష్టాలు బాధలు లేని సమాజాన్ని నిర్మిస్తే మతం అనేది అవసరమే ఉండదన్నారు. అటువంటి సమాజ నిర్మాణానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ కృషి చేస్తారన్నారు. కొంతమంది మత చాందసవాదులు తమ మతమే గొప్పదని ప్రతి ఒక్కరు తమ మత ఆచార సాంప్రదాయాలను కచ్చితంగా ఆచరించాలని ఆదేశాలు జారీ చేస్తూ మనుషుల మధ్య విద్వేషాలను రెచ్చగొడతారన్నారు. వ్యక్తుల జీవన విధానం మతాన్ని బట్టి ఉండాలని, దేవుడు సర్వోన్నతుడని, అన్ని ఆయనే నడిపిస్తాడని నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లాగా మత రాజ్యపాలన కొనసాగిస్తుంటారన్నారు. ఎదుటివారిది బూటకపు మతమని మాది మాత్రమే ఒరిజినల్ అంటూ ప్రజలను నమ్మిస్తూ మతం పేరుతో మారనహెూమం సృష్టిస్తారన్నారు. ఆ క్రమంలో హేతువాదులు, శాస్త్రీయ ఉద్యమకారులపై దాడులు హింసకు పాల్పడతారన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగిస్తూ ఇతర మతాల భావజాలంపై దాడులకు పూనుకుంటారన్నారు. ఈ విషయంలో బిజెపి హిందూ మతోన్మాదాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చన్నారు. కమ్యూనిస్టులు మాత్రం అందుకు భిన్నంగా అన్ని మతాలను సమానంగా గౌరవించాలని, రాజకీయాల నుండి మతాన్ని వేరు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడుతారన్నారు. కేంద్రంలో బిజెపి గత పదేళ్ల పాలనలో మతం మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ ఎజెండాగా ఉన్న హిందూ మత రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు.అందులో భాగంగా గత అనేక ఏళ్లుగా వేలాదిమంది మేధావులు, ప్రొఫెసర్లు,శాస్త్రీయ విజ్ఞానవంతులు సాధించిన ఫలితాలను,చరిత్రను వక్రీకరిస్తూ హిందూమత ప్రాచీన ఔన్నత్యాన్ని కీర్తించేలా,ముస్లింల పట్ల హేయ భావం కలిగించేలా విద్యా వ్యవస్థలో పెన మార్పులు తీసుకొచ్చారన్నారు. సున్నితమైన విద్యార్థుల యువత మనసులను మలినం చేసేలా,మత భావాలను ప్రేరేపించేలా పాఠ్యాంశాలను ప్రచురించడం దుర్మార్గమన్నారు. గాంధీని చంపిన గాడ్సే చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియకుండా బిజెపి మతోన్మాదులు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే గత పదేళ్ల కాలంలో విద్యార్థుల వేషధారణ,ప్రజల ఆహారపు అలవాట్లు వంటి అనేక అంశాలపై పెద్ద దుమారం లేపుతూ ఆర్ఎస్ఎస్ గుండాలు,గోరక్షక దళాల పేరుతో ముస్లింలపై దాడులకు పాల్పడ్డారన్నారు.రైతులు, కూలీలు,కార్మికులు అనేక రంగాలు,వర్గాలకు చెందిన ప్రజా సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించకుండా ప్రజలను మతం పేరుతో ఉన్మాదాలను ప్రేరేపిస్తూ ప్రజా సంపదను పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ బిజెపి ప్రభుత్వం లూటీ చేస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో కమ్యూనిస్టులు దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, ప్రజలకు సేవలు అందించడంలో అగ్రగామిగా నిలవాలని,రాజకీయ సైద్ధాంతిక అవగాహనతో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలనిన్నారు. విద్యార్థులు,యువతను ఆకర్షించే అనేక కార్యక్రమాలను నిర్వహించి కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం పార్టీ నిర్మాణం అనే అంశంపై పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి క్లాస్ బోధించారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేస్తూ





ప్రజా పోరాటాలను నిర్మించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలను రూపొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైన ఎత్తుగడలను రూపొందించుకొని అధిక స్థానాలను గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతులకు ప్రజలకు సాగునీటి, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మొదటి ప్రాధాన్యతగా పాలేరు రిజర్వాయర్ కు మాత్రమే నీటిని తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు,కట్టెకోల వెంకన్న,రచ్చ నరసింహారావు,దుగ్గి వెంకటేశ్వర్లు,భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి,మారుతి కొండలరావు,వల్లంచెట్ల భాస్కరరావు,ఆలగడప అంజయ్య,మందడపు మురళీకృష్ణ,దేగల వెంకటేశ్వరరావు,ఇంటూరి అశోక్,ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, రాసాల నవీన్,పొన్నం శివరాజు,శీలం అప్పారావు, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, బోదులబండ గ్రామ శాఖ కార్యదర్శి చింతలపాటి భాస్కర్,అనంతు ఎల్లయ్య, కొలదళ సీతారాములు, ఆలకుంట సీతారామారావు, పొట్ట పింజర స్టాలిన్, వెంకటేశ్వర్లు,నల్లగొండ శ్రీనివాస్ రావు,భూక్య జ్యోతి,ఎలమద్ది లెనిన్, బొడ్డు మధు,వాసంశెట్టి నరసయ్య,మీగడ లింగరాజు,పోతనబోయిన పెరుమాళ్ళు,మారుతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు తూములు మరమ్మతులు చేపట్టండి

## -లీక్లను అరికట్టి ఆయకట్టు రైతాంగంను ఆదుకోండి
## -చెరువుమాధారం రైతులు డీఈఈ కి వినతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువుమాధారం చెరువు తూములకు మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ డీఈఈ మన్మ ధరావు కు ఆయకట్టు రైతాంగం వినతి పత్రం అందించారు. మండలం లోని చెరువుమాధారం చెరువు కు ఉన్న తూములు మరమ్మతులకు నోచుకోక చెరువు నీరంతా వృధా గా పోతుందన్నారు.అదే విధంగా నందిగామ బ్రాంచి కెనాల్ రెగ్యూలేటర్ షట్టర్లు శిధిలావస్థలో ఉండటం వలన చెరువు నీరంతా ఏపీకి వృధా గా పోతుందని అన్నారు.వెంటనే కొత్త షట్టర్లు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతాంగం ను ఆదుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున్న చెరువు కు వచ్చే నీటిని నిల్వ చేసేందుకు లీక్ లు కాకుండా తూములు,రెగ్యూలేటర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు. డిఈఈ సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల ప్రతినిధులు అమర గాని ఎల్లయ్య,ఇంతియాజ్, లక్ష్మీనరసయ్య,మస్తాన్,ఎం నాగేశ్వరరావు, బూడిద బ్రహ్మం,పాలకుర్తి బోడయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం

## -సులభ కాంప్లెక్స్‌కు స్థలం పరిశీలించిన
## -ఎంపీడీవో.యం.ఎర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రజల సౌకర్యార్థం ప్రతీ మండలం లో సులభ కాంప్లెక్స్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు మంగళ వారం మండల కేంద్రంలో ఇప్పటికే ప్రధాన సెంటర్ లో ఉండటంతో,నూతనంగా నిర్మించనున్న ఆర్టీసీ బస్టాండ్ స్థలం కు సమీపంలో నిర్మించేందుకు మంగళవారం స్థలం ను ఎంపీడీవో యం.యర్రయ్య పరిశీలించారు.కాగా 100 గజాల స్థలంలో సులభ కాంప్లెక్స్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులు భావించారు. కాగా పంచాయతీ కి చెందిన 100 గజాల స్థలం ను ఎంపిక చేశారు.సులభ కాంప్లెక్స్ కు దాదాపు రూ.2.10 లక్షలు మాత్రమే ఇస్తుంది. మిగితా సొమ్ము ను స్థానిక గ్రామపంచాయతీ. నిధులు తో నిర్మించాలని అదేశాలు జారీ చేశారు.కాగా అందుకు సంబంధించిన నిధులు పంచాయతీ దగ్గర లేవని... నిధులు సమకూర్చటం కష్టమని అధికారులు పేర్కొన్నారు.ఇదే విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినటు తెలిసింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత విశ్వాసాలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదు

### -గత పదేళ్ల పాలనలో ఆర్ఎస్ఎస్ హిందూ రాజ్యం
### -స్థాపన లక్ష్యంగానే బిజెపి నాయకుల ప్రయాణం
### -ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మత విశ్వాసాలకు సిపిఎం వ్యతిరేకం కాదని అది వ్యక్తిగత విషయమని ప్రతి ఒక్కరి మతస్తుల విశ్వాసాలను సిపిఎం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోదులబండ గ్రామంలో కట్టెకోల కోదండం 40 వ వర్ధంతి సందర్భంగా అంతోటి లక్ష్మయ్య నగర్లో జరుగుతున్న పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతు లలో రెండవ రోజు మతం మతోన్మాదం అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు.పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూ మనిషికి కష్టాలు,బాధలు ఎదురైనప్పుడు వాటి నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందేందుకు మత విశ్వాసం పేరుతో అతీంద్రియ శక్తిని నమ్ముకుంటారన్నారు.ప్రతి మతాన్ని కొలవడానికి ఆచార సాంప్రదాయాల వ్యవస్థ ఉంటుందని, కొలవడానికి గుడి, మధ్యవర్తిగా పూజారి ఉంటాడని,ఒక గ్రంథం ఉంటుందని అన్నారు. హిందూమతంలో ముక్కోటి దేవతలు, దశావతారాలు ఉంటాయని హిందూ మతం అనేది ఒక జీవన విధానం అన్నారు.ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏదో శక్తి ప్రభావం ఉందని ప్రజలు అజ్ఞానంగా విశ్వసిస్తారన్నారు.అదే మతంగా ఆచరిస్తారన్నారు. కమ్యూనిస్టులు భౌతిక వాదులని మాత్రం రుజువుకు నిలబడేదే భౌతిక వాదమని నమ్ముతారన్నారు.కానీ బాధలు, భ్రమలలో నుంచి పుట్టేది భావవాదమన్నారు. మతం అనేది మత్తుమందు లాంటిదని కారల్ మార్క్స్ వందల సంవత్సరాల క్రిందటే సూత్రీకరించారన్నారు. అనేక మతస్తులు భావవాదానికి బానిసలు అవుతారన్నారు.కష్టాలు బాధలు లేని సమాజాన్ని నిర్మిస్తే మతం అనేది అవసరమే ఉండదన్నారు. అటువంటి సమాజ నిర్మాణానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ కృషి చేస్తారన్నారు. కొంతమంది మత చాందసవాదులు తమ మతమే గొప్పదని ప్రతి ఒక్కరు తమ మత ఆచార సాంప్రదాయాలను కచ్చితంగా ఆచరించాలని ఆదేశాలు జారీ చేస్తూ మనుషుల మధ్య విద్వేషాలను రెచ్చగొడతారన్నారు. వ్యక్తుల జీవన విధానం మతాన్ని బట్టి ఉండాలని, దేవుడు సర్వోన్నతుడని, అన్ని ఆయనే నడిపిస్తాడని నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లాగా మత రాజ్యపాలన కొనసాగిస్తుంటారన్నారు. ఎదుటివారిది బూటకపు మతమని మాది మాత్రమే ఒరిజినల్ అంటూ ప్రజలను నమ్మిస్తూ మతం పేరుతో మారనహోమం సృష్టిస్తారన్నారు. ఆ క్రమంలో హేతువాదులు, శాస్త్రీయ ఉద్యమకారులపై దాడులు హింసకు పాల్పడతారన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగిస్తూ ఇతర మతాల భావజాలంపై దాడులకు పూనుకుంటారన్నారు. ఈ విషయంలో బిజెపి హిందూ మతోన్మాదాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చన్నారు. కమ్యూనిస్టులు మాత్రం అందుకు భిన్నంగా అన్ని మతాలను సమానంగా గౌరవించాలని, రాజకీయాల నుండి మతాన్ని వేరు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడుతారన్నారు. కేంద్రంలో బిజెపి గత పదేళ్ల పాలనలో మతం మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ ఎజెండాగా ఉన్న హిందూ మత రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు.అందులో భాగంగా గత అనేక ఏళ్లుగా వేలాదిమంది మేధావులు, ప్రొఫెసర్లు,శాస్త్రీయ విజ్ఞానవంతులు సాధించిన ఫలితాలను,చరిత్రను వక్రీకరిస్తూ హిందూమత ప్రాచీన ఔన్నత్యాన్ని కీర్తించేలా,ముస్లింల పట్ల హేయ భావం కలిగించేలా విద్యా వ్యవస్థలో పెన మార్పులు తీసుకొచ్చారన్నారు. సున్నితమైన విద్యార్థుల యువత మనసులను మలినం చేసేలా,మత భావాలను ప్రేరేపించేలా పాఠ్యాంశాలను ప్రచురించడం దుర్మార్గమన్నారు. గాంధీని చంపిన గాడ్సే చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియకుండా బిజెపి మతోన్మాదులు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే గత పదేళ్ల కాలంలో విద్యార్థుల వేషధారణ,ప్రజల ఆహారపు అలవాట్లు వంటి అనేక అంశాలపై పెద్ద దుమారం లేపుతూ ఆర్ఎస్ఎస్ గుండాలు,గోరక్షక దళాల పేరుతో ముస్లింలపై దాడులకు పాల్పడ్డారన్నారు.రైతులు, కూలీలు,కార్మికులు అనేక రంగాలు,వర్గాలకు చెందిన ప్రజా సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించకుండా ప్రజలను మతం పేరుతో ఉన్మాదాలను ప్రేరేపిస్తూ ప్రజా సంపదను పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ బిజెపి ప్రభుత్వం లూటీ చేస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో కమ్యూనిస్టులు దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, ప్రజలకు సేవలు అందించడంలో అగ్రగామిగా నిలవాలని,రాజకీయ సైద్ధాంతిక అవగాహనతో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలనిన్నారు. విద్యార్థులు,యువతను ఆకర్షించే అనేక కార్యక్రమాలను నిర్వహించి కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం పార్టీ నిర్మాణం అనే అంశంపై పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి క్లాస్ బోధించారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేస్తూ





ప్రజా పోరాటాలను నిర్మించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలను రూపొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైన ఎత్తుగడలను రూపొందించుకొని అధిక స్థానాలను గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతులకు ప్రజలకు సాగునీటి, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మొదటి ప్రాధాన్యతగా పాలేరు రిజర్వాయర్ కు మాత్రమే నీటిని తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు,కట్టెకోల వెంకన్న,రచ్చ నరసింహారావు,దుగ్గి వెంకటేశ్వర్లు,భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి,మారుతి కొండలరావు,వల్లంచెట్ల భాస్కరరావు,ఆలగడప అంజయ్య,మందడపు మురళీకృష్ణ,దేగల వెంకటేశ్వరరావు,ఇంటూరి అశోక్,ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, రాసాల నవీన్,పొన్నం శివరాజు,శీలం అప్పారావు, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, బోదులబండ గ్రామ శాఖ కార్యదర్శి చింతలపాటి భాస్కర్,అనంతు ఎల్లయ్య, కొలదళ సీతారాములు, ఆలకుంట సీతారామారావు, పొట్ట పింజర స్టాలిన్, వెంకటేశ్వర్లు,నల్లగొండ శ్రీనివాస్ రావు,భూక్య జ్యోతి,ఎలమద్ది లెనిన్, బొడ్డు మధు,వాసంశెట్టి నరసయ్య,మీగడ లింగరాజు,పోతనబోయిన పెరుమాళ్ళు,మారుతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు తూములు మరమ్మతులు చేపట్టండి

### -లీక్లను అరికట్టి ఆయకట్టు రైతాంగంను ఆదుకోండి
### -చెరువుమాధారం రైతులు డీఈఈ కి వినతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువుమాధారం చెరువు తూములకు మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ డీఈఈ మన్మ ధరావు కు ఆయకట్టు రైతాంగం వినతి పత్రం అందించారు. మండలం లోని చెరువుమాధారం చెరువు కు ఉన్న తూములు మరమ్మతులకు నోచుకోక చెరువు నీరంతా వృధా గా పోతుందన్నారు.అదే విధంగా నందిగామ బ్రాంచి కెనాల్ రెగ్యులేటర్ షట్టర్లు శిథిలావస్థలో ఉండటం వలన చెరువు నీరంతా ఏపీకి వృధా గా పోతుందని అన్నారు.వెంటనే కొత్త షట్టర్లు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతాంగం ను ఆదుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున్న చెరువు కు వచ్చే నీటిని నిల్వ చేసేందుకు లీక్ లు కాకుండా తూములు,రెగ్యులేటర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు. డిఈఈ సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల ప్రతినిధులు అమర గాని ఎల్లయ్య,ఇంతియాజ్, లక్ష్మీనరసయ్య,మస్తాన్,ఎం నాగేశ్వరరావు, బూడిద బ్రహ్మం,పాలకుర్తి బోడయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం

### -సులభ కాంప్లెక్స్‌కు స్థలం పరిశీలించిన
### -ఎంపీడీవో.యం.ఎర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రజల సౌకర్యార్థం ప్రతీ మండలం లో సులభ కాంప్లెక్స్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఇప్పటికే ప్రధాన సెంటర్ లో ఉండటంతో,నూతనంగా నిర్మించనున్న ఆర్టీసీ బస్టాండ్ స్థలం కు సమీపంలో నిర్మించేందుకు మంగళవారం స్థలం ను ఎంపీడీవో యం.యర్రయ్య పరిశీలించారు.కాగా 100 గజాల స్థలంలో సులభ కాంప్లెక్స్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులు భావించారు. కాగా పంచాయతీ కి చెందిన 100 గజాల స్థలం ను ఎంపిక చేశారు.సులభ కాంప్లెక్స్ కు దాదాపు రూ.2.10 లక్షలు మాత్రమే ఇస్తుంది. మిగితా సొమ్ము ను స్థానిక గ్రామపంచాయతీ. నిధులు తో నిర్మించాలని అదేశాలు జారీ చేశారు.కాగా అందుకు సంబంధించిన నిధులు పంచాయతీ దగ్గర లేవని... నిధులు సమకూర్చటం కష్టమని అధికారులు పేర్కొన్నారు.ఇదే విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినటు తెలిసింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.